కాంగ్రెస్ గెలిస్తే ఒరిగేదేంలేదు

- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 23: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 17 ఎంపీ స్థానాల్లో గెలిస్తే కేంద్రంలో ఒరిగేదేమీలేదని, మళ్లీ నరేంద్ర మోదీ ప్రధానమంత్రి కావడం ఖాయమని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే. అరుణ అన్నారు. బీజేపీ విజయ సంకల్పయాత్రలో భాగంగా శుక్రవారం జడ్చర్లలోని నేతాజీ చౌరస్తాలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అంతకుముందు మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు శాంతికుమార్, శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సీతారాం, బాలత్రిపురసుందరి, సాహితీరెడ్డి, రాపోతుల శ్రీనివాస్‌గౌడ్, మధు పాల్గొన్నారు.

బాలానగర్, రాజాపూర్ మండలాల్లో..

బాలానగర్/రాజాపూర్, ఫిబ్రవరి 23: దేశాన్ని దోచుకోవడమే కాంగ్రెస్ పార్టీ నైజమని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. శుక్రవారం విజయ సంకల్ప యాత్ర మండల కేంద్రానికి చేరిన సందర్భంగా ఆమె మాట్లాడారు. మోదీని మరో సారి ప్రధానిగా చూడాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీలు ఎవరికైరినా వచ్చాయా అని మహిళలను అడిగారు. అంతకుముందు సంకల్పయాత్రకు మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. అలాగే రాజాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దేశ ప్రజలు బీజేపీకి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, శ్రీశైలం, నర్సింహులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లాలో 33 కేంద్రాలు ఏర్పాటు
- డీఐఈవో శ్రీధర్‌సుమన్

పాలమూరు, ఫిబ్రవరి 23 : ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డాక్టర్ శ్రీధర్‌సుమన్ చెప్పారు. శుక్రవారం ఇంటర్ పరీక్షలపై జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో డీఈసీ సభ్యులు ఉమామహేశ్వర్, రవీందర్ చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, కస్టోడియన్ తదితర అధికారులకు శిక్షణ నిర్వహించారు. ఈనెల 28వ తేదీ నుంచి మార్చి 16వరకు నిర్వహించే పరీక్షల కోసం జిల్లాలో 33 కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 10,976 మంది, రెండో సంవత్సరం విద్యార్థులు 10,954 మంది.. మొత్తం 21,930 మంది పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్ష ఉంటుందని, విద్యార్థులు 8:30గంటలకే పే కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుందని, నిమిషం నిబంధన అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం ఆర్టీసీ బస్సులు ఉదయం 7గంటల నుంచి అందుబాటులో ఉంచే లా చూడాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రాల్లో తాగు నీరు, మరుగు దొడ్లు ఉండేలా చూడాలని, హెల్త్ కిట్లతో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పొరపాట్లకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Kosgi Village కి చెందిన Maale Mallesh S/o Chandrashekar, age 21 years, Occ: Business, R/o H.No.13-86, Kummari Street, Kosgi Village, Kosgi Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్ – II గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్ –II వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY

Residential plot bearing No.15, admeasuring 189.66 Sq.Yrds., out of Sy.No.1734a/5, 1734/A5/1, 1734/A5/2, 1734/A5/3, in ward No.7 situated at Kosgi Village Shivara of Kosgi Mandal, Narayanpet Dist., which is bounded as under : **East:** Sy.No. 1734, **West:** 20 Ft wide Road, **North:** Plot No.16, **South:** Plot No.14.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Naredgul Village కి చెందిన Smt. Salenka Swarupa D/o Salenka Venkat Reddy, age 37 years, Occ: Agri., R/o H.No. 9-43/A/42, Chilukuri Enclave, Naredgul Village, Balapur Mandal, KV Ranga Reddy Dist., **Applicant/ Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్ – II గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్ –II వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing No.6-84, constructed in residential plot admeasuring 658.16 sq.Yrds., plinth area 617.50 SFT., situated at Venkatapur Village Shivara of Marikal Mandal, Narayanpet Dist., which is bounded as under : **East:** House of Kadumuru Sai Reddy, **West:** House of Vadde Hanmanthu **North:** BT Road, **South:** House of K. Raja Reddy.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Damargidda Village కి చెందిన Tak Thippanna S/o Tak Ambadas, age 38 years, Occ: Pvt., Employee, R/o H.No. 9-17, Shivaji Nagar, Damargidda Village, Damargidda Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నారాయణపేట బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నారాయణపేట బ్రాంచ్ వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing No.7-7/61, (assessment No.810) constructed in residential plot admeasuring 150.87 Sq.Yrds., plinth area 804.84 SFT., situated at Damargidda Village Shivara of Damargidda Mandal, Narayanpet Dist., which is bounded as under : **East:** House of Shivaji Shingade, **West:** GP Road, **North:** GP Road, **South:** House of Motilal Pendu.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Dhanwada Village కి చెందిన S. Kiran Kumar S/o S. Venkatesh, age 41 years, Occ: Business, R/o H.No.9-48/A, Vasavi Nagar, Dhanwada Village & Mandal Narayanpet Dist., **Applicant/ Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నారాయణపేట బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నారాయణపేట బ్రాంచ్ వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY

Residential plot bearing No.94, admeasuring 150 Sq.Yrds., out of Sy.No.569 situated at Devarkadra Village Shivara of Devarkadra Mandal, Mahabubnagar Dist., which is bounded as under : **East:** 25 Ft. wide Road, **West:** Plot No.111, **North:** Plot No.95, **South:** Plot No.94/1

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Muraharidoddi Village కి చెందిన Badkal Devappa S/o Badkal Pedda Jindappa, age 43 years, Occ: Agri., R/o H.No.7-33/1, Muraharidoddi Village, Krishna Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నారాయణపేట బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నారాయణపేట బ్రాంచ్ వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY

Residential plot bearing No.8, admeasuring 133.33 Sq.Yrds., out of Sy.No.801 & 802a1 situated at Srinivasa Colony, Gudeballur Village Shivara of Krishna Mandal, Narayanpet Dist., which is bounded as under : **East:** 25 Ft wide Road, **West:** Plot No.14, **North:** Plot No.7, **South:** Plot No.9.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Masaipalli Village కి చెందిన Dobbali Ganesh S/o Ramaiah, age 38 years, Occ: Business, R/o H.No.1-53, Masaipalli Village, Kosgi Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నారాయణపేట బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నారాయణపేట బ్రాంచ్ వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY

Residential plot bearing No.51, admeasuring 110.22 Sq.Yrds., out of Sy.No.1666 situated at Kosgi Village Shivara of Kosgi Mandal, Narayanpet Dist., which is bounded as under : **East:** Plot No.31, **West:** 15 Ft wide Road, **North:** 12 Ft. wide Road, **South:** Plot No.50.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

రేపు 'మీసేవా' పరీక్ష

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 23 : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 25న మీసేవా కొత్త ఫ్రాంచైజీ పోస్టు కోసం పరీక్ష నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ శ్రీహర్ష శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఏదైనా గుర్తింపు కార్డుతో పాటు మీసేవా అక్నాలెడ్జ్‌మెంట్ కార్డు వెంట తీసుకు రావాలన్నారు. ఈ పరీక్షకు 334 మంది హాజరవుతారని, అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేయాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష ఉంటుందని, సెల్‌ఫోన్, చేతి గడియారాలు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడవన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.

NT-313897-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

కనుల పండువగా వెంకన్న కల్యాణం

పాలమూరు:ల క్ష్మీనర్సింహస్వామి వారి కల్యాణాన్ని నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు

జడ్చర్ల, ఫిబ్రవరి 23: జడ్చర్ల శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం స్వామి కల్యాణోత్సవాన్ని కనులపండువలా నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, ఎదుర్కోళ్లు నిర్వహించారు. త ర్వాత స్వామి అమ్మవార్లకు ఆలయ ధర్మకర్త న రహరి భీంసేనాచార్య, సుదీంద్రాచార్యుల ఆ ధ్వర్యంలో అంగరంగ వైభవంగా స్వామి, అ మ్మవార్లకు కల్యాణం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా అ న్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 10 గంటలకు పూలతేరు(చిన్నతేరు)ను నిర్వహించారు. శనివారం రాత్రి 10గంటలకు పెద్దతేరు నిర్వహించనున్నామని ఆలయ వంశపారంప ర్య ధర్మకర్త భీంసేనాచార్యులు తెలిపారు.

వైభవంగా శ్రీనివాసునికి ప్రభోత్సవం

పాలమూరు, ఫిబ్రవరి 23 : మహబూబ్‌నగర్ రూరల్ మండలం మన్యంకొండ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం శ్రీవారికి అంగరంగ వైభవంగా ప్రభోత్సవం (చిన్నతేరు) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం అదేవిధంగా స్వామివారికి విశేష అలంకరణతో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అళహరి మధుసూదన్‌కుమార్, ఈవో శ్రీనివాసరాజు, అర్చకులు పాల్గొన్నారు.

లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో..

మహబూబ్‌నగర్‌లోని సింహగిరి శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం స్వామి వారికి అశ్వవాహన సేవ, అనంతరం కల్యాణం అంగరంగవైభవంగా జరిపించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చంద్రమౌళి, ఈవో రంగాచార్యులు, ఆలయ సుందరీకరణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా గరుడవాహన సేవ

మరికల్, ఫిబ్రవరి 23 : మండలంలోని ఎక్లాస్‌పూర్ స్టేజీ వద్ద వెలసిన శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని గరుడ వాహనంపై ఊరేగిస్తూ ఉత్సవాలు నిర్వహించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని వాసవీమాత ఆలయ నిర్మాణం చేసి నాలుగేండ్లు పూర్తి కావడంతో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు సుజేంద్ర, నాయకులు సత్యనారాయణ, రమేశ్, జగదీశ్, శ్రీనివాసులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల : లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని నిర్వహిస్తున్న పూజారులు

వేపూరు చిన్నారెడ్డి ఆశయాలు కొనసాగిస్తాం

నాయకులతో కలిసి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 23: పాలమూరు రెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసి స్వర్గీయ వేపూరు చిన్నారెడ్డి విగ్రహాన్ని ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఏపీ జితేందర్‌రెడ్డితో కలిసి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థుల ఉన్నత చదువులకు తమ వంతుగా సహకారం అందించి, వారికి తోడుగా నిలిచిన మహనుభావుడు వేపూరి చిన్నారెడ్డి అని కొనియాడారు. రెడ్డి సేవాసమితికి అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సినీ నిర్మాత బసిరెడ్డి, రెడ్డి సేవాసమితి సభ్యులు ఇంద్రసేనారెడ్డి, రాజేందర్‌రెడ్డి, మల్లు నర్సింహారెడ్డి, సురేందర్‌రెడ్డి, వెంకట్రామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోయ తోటయ్య సేవలు చిరస్మరణీయం

జడ్చర్ల, ఫిబ్రవరి 23 : విశ్రాంత ఉద్యోగి, సమాజసేవకుడు కోయ తోటయ్య సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర సంగీతనాటక అకాడమి మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్ అన్నారు. జడ్చర్ల పట్టణంలోని అనురాగిణి అనాథాశ్రమంలో శుక్రవారం తోటయ్య సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై తోటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మంచన గుండేరావు, ఆశ్రమ అధ్యక్షుడు మంచన విఠలయ్య, మహేశ్వర్, బుచ్చిలింగం, కృష్ణయ్య, అయ్యన్న, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఇసుకను ప్రభుత్వ పనులకు ఉపయోగించాలి: కలెక్టర్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 23: అక్రమ ఇసుకను ప్రభుత్వ పనులకు ఉపయోగించుకోవాలని కలెక్టర్ రవి నాయక్ అన్నారు. శుక్రవారం వెబ్‌ఎక్స్ ద్వారా అధికారులతో మాట్లాడారు. ధరణి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి, మీ సేవ పెండింగ్ దరఖాస్తులు, ఇసుక పెనాల్టీలు, లే అవుట్‌లు, షాదీముబారక్, కల్యాణ లక్ష్మి దరఖాస్తులపై మండలాల వారీగా సమీక్షించారు. దరఖాస్తులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అక్రమ రవాణా చేస్తూ స్వాధీనం చేసుకున్న ఇసుకను సీసీ రోడ్లు, ప్రభుత్వ పనులకు వినియోగించుకోవాలన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ద్వారా మార్పులు, చేర్పుల కోసం వచ్చిన పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

25న పురుషుల జట్టు ఎంపిక

మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 23 : నల్లగొండ జిల్లాలో మార్చి 2నుంచి 4వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సీనియర్స్ పురుషుల కబడ్డీ టోర్నీకి జిల్లా పురుషుల జట్టు ఎంపికలను ఈనెల 25న స్థానిక స్టేడియం మైదానంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శాంతికుమార్, కురుమూర్తి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు ఆధార్ కార్డుతో మధ్యాహ్నం 3గంటలకు స్టేడియం మైదానంలో రిపోర్టు చేయాలని కోరారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

నారాయణపేట, ఫిబ్రవరి 23 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. గత జనవరి 12 నుంచి 14వ తేదీ వరకు విజయవాడలో జరిగిన జాతీయస్థాయి సీనియర్ షూటింగ్ బాల్ మహిళా క్రీడల్లో స్వప్న ప్రతిభ చాటగా, జూనియర్ విభాగంలో బస్వంత్ గౌడ్, మోహన్, శివానీ బంగారు పతకాలు సాధించారు. వచ్చే నెలలో ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం ఘజియాబాద్‌లో జరిగే జాతీయస్థాయి క్రీడలకు మధుప్రియ, మల్లేశ్వరీ, తిలక్‌సింగ్, రంజిత్‌కుమార్ ఎంపికయ్యారు. వీరందరినీ శుక్రవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఎస్పీ శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో షూటింగ్‌బాల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాలం తదితరులు పాల్గొన్నారు.

నవాబ్‌పేట తాసీల్దార్‌గా నాన్య నాయక్

నవాబ్‌పేట, ఫిబ్రవరి23: నవాబ్‌పేట నూతన తాసీల్దార్‌గా నాన్య నాయక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తాసీల్దార్‌గా పని చేసిన మల్లికార్జునరావు వనపర్తికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ఏడీవోగా పని చేస్తున్న నాన్య నాయక్ వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు తాసీల్దార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు జాతర వేలం

భూత్పూర్, ఫిబ్రవరి 23 : శ్రీ మునిరంగ స్వామి బ్రహ్మోత్సవాలు 29 నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ సందర్భంగా జాతర వేలాన్ని శనివారం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ తెలిపారు. వేలానికి రూ.10వేలు, లడ్డూ, ప్రసాదాలకు రూ.2 వేలు, తైబజార్‌కు రూ.2 వేలను డిపాజిట్ చేయాలని సూచించారు. ఆసక్తి ఉన్న వారు నిర్ణీత సమయంలోగా నగదు డిపాజిట్ చేయాలని కోరారు. ఆయన వెంట కౌన్సిలర్ గడ్డం నాగమ్మ, ఆలయ కమిటీ సభ్యులు నర్సింహులు, రాములు, యాదయ్య, శ్రీశైలం, రమేశ్ పాల్గొన్నారు.

కళాశాలల ఏర్పాటుకు కృషి

పాలమూరు, ఫిబ్రవరి 23: స్థానిక పాలమూరు విశ్వవిద్యాలయంలో లా, ఇంజినీరింగ్ కళాశాలల ఏర్పాటు కోసం కృషి చేస్తానని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పీయూలో విద్యార్థి సంఘాల కార్యాచరణలో భాగంగా నిరాహార దీక్షకు ఆయన సం ఘీభావంగా మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కుమారస్వామి, భూమయ్య, రవి కుమార్, విజయభాస్కర్, గాలెన్న, రంగప్ప సంఘీభావం తెలిపారు. సమావేశంలో డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు అవెజ్, కమలాకర్ మాదిగ పాల్గొన్నారు.

జిల్లాస్థాయి టెస్ట్‌లో ప్రతిభ

నవాబ్‌పేట, ఫిబ్రవరి 23 : జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో మండలంలోని కాకర్లపహాడ్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుపొందారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం డ్రీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో 6, 7వ తరగతులకు చెందిన బాలీశ్వరి, మాధురి జిల్లా మొదటి బహుమతి లభించగా, అదే పాఠశాలకు చెందిన జగదీశ్వరాచారి అనే విద్యార్థికి రెండో బహుమతి లభించిందని హెచ్‌ఎం విజయ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు.

'అప్రమత్తంగా ఉండాలి'

మూసాపేట, ఫిబ్రవరి 23 : సస్యరక్షణ కోసం చీడపీడల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్ సూచించారు. శుక్రవారం మండలంలోని కొమిరెడ్డిపల్లిలో ఆయన వరి పంటలను పరిశీలించారు. ఎక్కువగా తెగుళ్లు వచ్చినట్లు గుర్తించారు.

ఈ సందర్భంగా వాటి నివారణకు తీసుకోవాల్సిన మందుల ను రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏవో రాజేందర్ రెడ్డి, ఏఈవో శివ ఉన్నారు.

వాహనాలకు వేలం

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 23: మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గుర్తింపు లేని 16 వాహనాలకు వేలం నిర్వహించామని నారాయణపేట జిల్లా అదనపు ఎస్పీ నాగేంద్రుడు తెలిపారు. కార్యక్రమంలో మక్తల్ సీఐ చంద్రశేఖర్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ పితామహుడు గాడ్గేబాబా

నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు

జడ్చర్ల, ఫిబ్రవరి 23 : పరిశుభ్రత కోసం పరితపించిన స్వచ్ఛభారత్ పితామహుడు గాడ్గే బాబా అని రజక సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం జడ్చర్ల పట్టణంలో బాలాజీ నగర్‌లో రజక సంఘం పట్టణ అధ్యక్షుడు బి.శివకుమార్ ఆధ్వర్యంలో సంత్‌గాడ్గే బాబా మహరాజ్ జయంతిని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడు శేఖర్, ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, సభ్యులు శ్రీను, నరేశ్, రమేశ్, బాలకృష్ణ,నరేందర్, సతీశ్ ఉన్నారు.

గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులకు అభినందన

గోల్డ్‌మెడల్ గ్రహీతలను అభినందిస్తున్న కళాశాల బృందం

పాలమూరు, ఫిబ్రవరి 23 : స్థానిక పాలమూరు విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న 4వ స్నాతకోత్సవం వేడుకల సందర్భంగా డిగ్రీ వివిధ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన 72 కళాశాలల్లో ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. అందులో వాసవి డిగ్రీ/పీజీ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు దివ్యబంగడ్ బీకాం 2019–22బ్యాచ్, ఎస్.మౌనిక బీకాం 2020–23బ్యాచ్, పూజ లకోటియ బీబీఏ 2020–23బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా శుక్రవారం కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసయ్య, బృందం పుష్ప గుచ్ఛం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రజనీకాంత్, ప్రిన్సిపాల్ కొండస్వామి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మృతి పార్టీకి తీరని లోటు

మరికల్/భూత్పూర్/మహమ్మదాబాద్ , ఫిబ్రవరి 23 : సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి బీఆర్‌ఎస్ పార్టీకి తీరని లోటని నారాయణపేట జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ గౌని సురేఖారెడ్డి, వైస్‌ఎంపీపీ రవికుమార్, ఎంపీటీసీలు గోపాల్, సుజాత, మండల కోఆప్షన్ సభ్యుడు మతీన్, మాజీ సర్పంచ్ గోవర్ధన్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే ధన్వాడలో మండలాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్, గౌని శ్రీనివాసులు సంతాపం వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత మృతి బీఆర్‌ఎస్ పార్టీకి తీరని లోటని భూత్పూర్ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఓఆర్ఆర్‌పై ప్రమాదవశాత్తు ఎమ్మెల్యే మృతి చెందడంతో మండల కేంద్రంలోని చౌరస్తాలో ఆమె ఫొటోను ఏర్పాటు చేసి బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంతాపం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే లాస్య నందిత కారు ప్రమాదంలో మృతి చెందడం పార్టీకి తీరనిలోటని మహమ్మదాబాద్ మండల మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, మాజీ వైస్ ఎంపీపీ రాధారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేం ద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎ మ్మెల్యే నందిత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణగౌడ్, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌గౌడ్, అక్బర్, వేణుగౌడ్, వెంకటయ్య, చెన్నయ్య ఉన్నారు.

జడ్చర్లలో..

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి23 : సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య పేర్కొన్నారు. శుక్రవారం జడ్చర్లలోని అంబేద్కర్ చౌరస్తాలో జెడ్పీ వైస్‌చైర్మన్‌తోపా టు బీఆర్‌ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లాస్యనందిత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా మొదటిసారి గెలిచిన లాస్యనందిత మృతిచెందడం పార్టీకి తీరనిలోటు అని అన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు జంగయ్య, ప్రణీల్‌చందర్, నర్సింహ, రేణుక, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్లటౌన్ : లాస్యనందిత చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్నబీఆ ర్‌ఎస్‌నా యకులు

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 23: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. జాతీయస్థాయి సీనియర్ షూటింగ్ బాల్ మహిళా క్రీడల్లో విజయం సాధించిన క్రీడాకారులను శుక్రవారం కార్యాలయంలో శాలువాలతో సత్కరించారని విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు బి.గోపాలం తెలిపారు. జనవరిలో విజయవాడలో నిర్వహించిన జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో పాల్గొని ఇండియా జట్టులో స్థానం సంపాదించిన స్వప్నను, అలాగే బంగారు పతకాలు సాధించిన జస్వంత్, మోహన్, శివాని, మల్లీశ్వరి, మధుప్రియను అభినందించారన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

మద్దూరు(కొత్తపల్లి), ఫిబ్రవరి 23: మద్దూరు, కొత్తపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మద్దూర్ తాసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొడంగల్ 'కాడా' అధికారి వెంకట్‌రెడ్డి హాజరై 144 చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ నర్సింహులు, తాసీల్దార్ మహేశ్‌గౌడ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

కోస్గిలో..

కోస్గి, ఫిబ్రవరి 23 : లబ్ధిదారులకు కొడంగల్ కాడ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. శుక్రవారం గుండుమాల్‌లోని రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రత్యేక అధికారి, ప్రజాప్రతినిధులతో కలిసి 124 కల్యాణలక్ష్మి, ఆరు షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మధుకర్‌రావు, జెడ్పీటీసీ ప్రకాశ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, ఆర్ఐ వెంకట్రారాములు, భీమమ్మ ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట, ఫిబ్రవరి 23 : పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులు ఎస్సీ స్టడీ సర్కిల్‌లో రెసిడెన్షియల్ పద్ధతిలో శిక్షణ పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ అభివృద్ధి అధికారి కన్యాకుమారి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. డిగ్రీ ఉత్తీర్ణులై ఉండి వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.3లక్షలకు మించరాదన్నారు. మార్చి 10వ తేదీన మహబూబ్‌నగర్‌లో ఉదయం 11 నుంచి 1గంట వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని, ఆసక్తి ఉన్న వారు మార్చి 3వ తేదీలోగా www.tsstudycircle.co.in లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నర్సరీ పరిశీలన

దేవరకద్ర, ఫిబ్రవరి 23 : మండలంలోని చౌదర్‌పల్లిలో ఎంపీడీవో శ్రీనివాస్ రావు నర్సరీ, పల్లెప్రకృతి వనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీలో పనులు కల్పిస్తామన్నారు. కూలీలు నర్సరీ, పల్లెప్రకృతి వనాల్లో ఉన్న మొక్కలు వేసవిలో ఎండిపోకుండా ప్రతిరోజూ మొక్కల కు నీటిని అందించాలని కార్యదర్శికి సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపాధి సిబ్బంది ఉన్నారు.

తరగతుల పరిశీలన

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 23: విద్యా వికాసంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని మక్తల్ జి ల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్లస్టర్ హెడ్మాస్టర్ అనిల్ గౌడ్ అన్నారు. ఎఫ్‌ఎల్‌ఎన్ తరగతుల పరిశీలనలో భాగంగా శుక్రవారం మక్తల్ మండలంలోని దాసరి దొడ్డిలోని యూపీఎస్ పాఠశాలను తనిఖీ చేశా రు. రాబోయే ఫార్మేటివ్ అసెస్మెంట్ టెస్ట్ అసైన్మెంట్ టెస్ట్–2కు విద్యార్థులను ఇప్పటి నుంచే సిద్ధం చేయాలని సూచించారు.

ఇండోర్ స్టేడియంలో షటిల్ సాధనకు

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 23: జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో షటిల్ సాధన కోసం పేఅండ్ ప్లే పద్ధతిన దరఖాస్తు చేసుకోవాలని డీవైఎస్‌వో శ్రీనివాస్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. మార్చి 5 నుంచి షటిల్ బ్యాడ్మింటన్ సాధన ప్రారంభమవుతుందని, 15ఏండ్లు పైబడిన వారు ప్రవేశ రుసుం రూ.1500, నెలకు 1000, క్రీడాకారులు అండర్–15 వారికి ప్రవేశ రుసుం రూ.1200, నెలకు రూ. 800 చొప్పున చెల్లించాలని పేర్కొన్నారు. ఉదయం 6:30 గంటల నుంచి 10:30 గంటల వరకు, మధ్యాహ్నం 3:30 గంటల నుంచి 7:30 గంటల వరకు సాధన చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 9440656162ను సంప్రదించాలని కోరారు.

'కేంద్రం' దిష్టిబొమ్మ దహనం

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 23 : ఢిల్లీలో అన్నదాత ఉద్యమంపై కేంద్ర ప్రభుత్వం దమనకాండను ఖండిస్తున్నట్లు అఖిల భారత ప్రగతిశీల రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, సీపీఐ ఎంఎల్ మాస్లైన్ జిల్లా కార్యదర్శి రాము, డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ అన్నారు. ఈనెల 21న హర్యానా ప్రభుత్వం, పోలీసులు జరిపిన కాల్పుల్లో యువరైతు శుభకరన్‌సింగ్ మృతి చెందడాన్ని నిరసిస్తూ శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏఐపీకేఎస్, ఏఐపీకేఎంఎస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళాసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి పాల్గొన్నారు.